ఉపాధికి ప్రణాళిక


ఉపాధి పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)


ఉపాధి పనుల గుర్తింపునకు నిర్వహిస్తున్న గ్రామ సభలు

- పనుల కల్పనకు అధికారుల కసరత్తు
- ప్రజలు, రైతులు కోరుకునే పనులకే తొలి ప్రాధాన్యం
- 120 చోట్ల గ్రామసభలు నిర్వహిస్తున్న అధికారులు

రాయవరం: పల్లెల్లో ఉపాధి పనుల ప్రణాళికల తయారీలో అధికారులు నిమగ్నమయ్యారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి గ్రామాల్లో చేపట్టబోయే పనుల గుర్తింపునకు అధికారులు శ్రీకారం చుట్టారు. ఇందుకోసం గ్రామసభలు సైతం నిర్వహిస్తున్నారు. రైతులు, గ్రామస్తులు తమకు అవసరమైన పనులను ఎంపిక చేసుకుని గ్రామసభల్లో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించారు. ఎంపిక చేసిన పనులపై ప్రతిపాదనలు రూపొందించి, మంజూరుకు ప్రభుత్వానికి నివేదిక పంపనున్నారు.

ఇదీ పరిస్థితి

రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల పరిధిలోని మండపేట, రామచంద్రపురం, కె.గంగవరం, రాయవరం, కపిలేశ్వరపురం, కాజులూరు మండలాల్లో 72,797 మందికి జాబ్‌కార్డులు ఉన్నాయి. ఏటా లక్ష్యానికి మించి ఉపాధి పనులు చేపడుతున్నారు. ముందుగా తయారు చేసుకున్న ప్రణాళికల ఆధారంగా సకాలంలో పనులు చేస్తున్నారు. ఈ పనుల నిర్వహణకు గ్రామసభలే కీలకం. ఇప్పటికే జాతీయ స్థాయిలో జిల్లా ఉపాధి హామీ పథకం వేతనదారులకు పనులు కల్పించడంలోనూ, మెటీరియల్ కాంపోనెంట్ పనులు చేయడంలోనూ గుర్తింపు ఉంది. ఉపాధి హామీలో భాగంగా వేతనదారులకు అధిక పని దినాలు కల్పించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. ఏటా గ్రామాల్లో చేపట్టబోయే పనులను ముందుగానే గుర్తిస్తారు. ఇందులో మొత్తం 95 రకాల పనులు ఉంటాయి. వాటిలో మనకు ఏ పనులు అనుకూలంగా ఉన్నాయనేది గుర్తించి వాటిని అధికారులకు తెలియజేయాలి. ఉపాధి హామీ పథకం అధికారులు మండలాల వారీగా ఇప్పటికే గ్రామసభల షెడ్యూల్ రూపొందించారు. ఇంకుడు గుంతలు, కంపోస్టుయార్డు, ఫారం పాండ్స్, సామూహిక ఇంకుడుగుంతలు, ఉద్యానవన అభివృద్ధి, శ్మశానవాటికలు, రైతులు పొలాలకు వెళ్లే రహదారులు, పంట పొలాల్లో పూడికతీత, మంచినీటి చెరువుల్లో పూడికతీత, మొక్కలు నాటడం, కొబ్బరిచెట్లకు రింగ్ ట్రెంచ్‌స్ తదితర పనులు కల్పనకు కృషి చేస్తున్నారు.

క్లస్టర్ పరిధిలో గ్రామ సభలు

రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల్లోని ఆరు మండలాల పరిధిలోని 120 గ్రామాల్లో ఉపాధి పనులు చేసేందుకు అవకాశముంది. 120 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించేందుకు అధికారులు షెడ్యూల్ ఖరారు చేశారు. షెడ్యూల్ ఆధారంగా ఈ నెల రెండో తేదీ నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నారు. ఈ నెలాఖరు వరకూ నిర్వహించే సాధారణ గ్రామసభల్లో ఉపాధి పనులకు ప్రణాళికలు రూపొందిస్తారు. ఈ గ్రామసభల నివేదికలను అనుసరించి గ్రామం నుంచి వచ్చిన వినతులకు వచ్చే నెలలో మండల పరిషత్‌ల, అనంతరం జిల్లా పరిషత్ ఆమోదానికి పంపిస్తారు. వచ్చే ఏడాది జనవరి, ఫిబ్రవరిలో మండలం ప్రణాళికలపై ఉన్నతాధికారులకు నివేదిస్తారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో కొత్త ఆర్థిక సంవత్సరంలో పనులు ప్రారంభిస్తారు.

లక్ష్యం దిశగా..

క్లస్టర్ పరిధిలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో లక్ష్యం మేరకు పనులు చేపడుతున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో క్లస్టర్ పరిధిలో కూలీలకు 15,71,060 ఉపాధి పని దినాలు కల్పించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ జరిగిన పనుల్లో 13.04,155 పనిదినాలు కల్పించారు. ఈ ఏడాది మార్చి నాటికి లక్ష్యం మేరకు పనులు పూర్తి చేయాల్సి ఉంటుంది. యాక్టివ్ జాబ్‌కార్డులు 52647 గాను 85444 జాబ్‌కార్డుదారులకు పనులు కల్పించారు. వేతనాల రూపంలో ఇప్పటి వరకూ 37.92 కోట్లు వేతనాల రూపంలో చెల్లించగా, మెటీరియల్ కాస్ట్‌గా ఇప్పటి వరకూ రూ.8.16 కోట్లు చెల్లించారు. మొత్తం మీద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.47.62 కోట్ల విలువైన పనులను చేపట్టారు.13,04,155 మందికి పని దినాలు కల్పించారు. రోజుకు ప్రతి వేతనదారుడికి రూ.300 వేతనం కల్పించాలి. ఈ విధంగా ఉపాధి కూలీకి సగటు వేతనం రూ.295లు చెల్లిస్తున్నారు.

ప్రతి కుటుంబానికి ఉపాధి



ప్రస్తుతం గ్రామసభల ద్వారా గుర్తిస్తున్న పనులకు పంచాయతీల్లో తీర్మానాలు తీసుకునే పనిలో ఉన్నాం. వచ్చే ఏడాది ఏప్రిల్–1 నుంచి గుర్తించిన పనులను ప్రారంభిస్తాం. తీర్మానాల్లో గుర్తించిన పనులకు అంచనాలు రూపొందించి, ఉన్నతాధికారుల పాలనా ఆమోదాన్ని తీసుకుంటాం. ప్రతి కుటుంబానికీ ఉపాధి పనుల కల్పన లక్ష్యంగా గ్రామసభలు నిర్వహిస్తున్నాం.

– ఎం.ఈశ్వరరావు, ఉపాధి హామీ పథకం ఏపీవో, రామచంద్రపురం

ప్రజా భాగస్వామ్యానికే ప్రాధాన్యం



ఉపాధి హామీ పథకంలో వివిధ రకాల పనులు చేపడుతున్నాం. వాటి ద్వారా ఆయా గ్రామాలకు ప్రయోజనం చేకూరుతోంది. గ్రామసభల ద్వారా ప్రజలు, రైతులు సూచించిన పనులకే ప్రాధాన్యం ఇస్తున్నాం. షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు నిర్వహిస్తున్నాం.

– జి.సుధారాణి, ఏపీవో, ఉపాధి హామీ పథకం, రాయవరం

క్లుప్తంగా

18న సర్వసభ్య సమావేశం

కె.గంగవరం: ఈ నెల 18 మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎస్.శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ పంపన నాగమణి అధ్యక్షతన ఉదయం 10.30లకు సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. సమావేశానికి అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల వారీగా తమ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికతో హాజరు కావాలన్నారు. దీంతో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరు కావాలని ఆయన కోరారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన


కోరుమిల్లిలో అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే వేగుళ్ళ

కపిలేశ్వరపురం: పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని కోరుమిల్లి, కపిలేశ్వరపురం, అచ్యుతాపురం, వల్లూరు, అద్దంకివారిలంక గ్రామాల్లో మంగళవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.1.75,70,000తో సీసీ రహదారుల నిర్మాణాలు, తదితర అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. కోరుమిల్లిలో ఎన్ఆర్ఈజీఎస్ పనుల ద్వారా 277 మంది కుటుంబాలకు ఉపాధి లభిస్తుందన్నారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి వేగుళ్ల లీలాకృష్ణ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

తాళ్లపొలంలో...

రామచంద్రపురం రూరల్: మండలంలోని తాళ్లపొలంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు సుమారు రూ.1.29 కోట్లతో చేపడుతున్న సీసీ రోడ్లు, గోకులాలు, ఇతర అభివృద్ధి పనులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం మంగళవారం శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కడలి పద్మజ్యోతి, పంచాయతీరాజ్ డీఈ చింతా భూషణ్‌ప్రసాద్, ఏఈ యేసురత్నం, గ్రామస్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గంధోత్సవం


వెలంపాలెంలో గంధం, జెండాలతో ఊరేగింపు

రామచంద్రపురం రూరల్: మండలంలోని వెలంపాలెం షాబాజియా జామియా మసీదులోని హజరత్ మహబూబ్ సుభాని గంధోత్సవం మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ ఫాజిల్ ఆధ్వర్యంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గంధం, హజరత్ మహబూబ్ సుబానీ జెండాలతో ఊరేగింపు నిర్వహించారు. మసీదు గురువు గులాబ్ ముస్తఫా ఫాతీహా చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. వారికి భోజన వసతి కల్పించారు. మసీదు కమిటీ సభ్యులు బాబూలాల్, షేక్ జమాల్ హుస్సేన్, అలీఖాన్, నౌషాద్‌బాబు, హుస్సేన్ ఆగా, షేక్ బాబ్జీ ఏర్పాట్లు పర్యవేక్షించారు. మత గురువులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు

రామచంద్రపురం: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నేటి నుంచి ఈనెల 17 వరకు తుపాను హెచ్చరికల కారణంగా రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు ఆర్డీవో ఖాతీబ్ కౌసర్ బానో మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డివిజన్ స్థాయిలో పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంతో పాటుగా డివిజన్ పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లోనూ కంట్రోల్ రూమ్స్‌ను ఏర్పాటు చేసినట్లు ఆర్డీవో తెలిపారు.

కార్యాలయం	ఫోన్ నంబర్
ఆర్డీవో	08857-245166
తహసీల్దార్ రామచంద్రపురం	9849903904
తహసీల్దార్ మండపేట	9849903903
తహసీల్దార్ కె.గంగవరం	8008803197
తహసీల్దార్ రాయవరం	9849903905
తహసీల్దార్ కపిలేశ్వరపురం	9493787996

కె.గంగవరం తహసీల్దార్‌గా మృత్యుంజయరావు



కె.గంగవరం: మండల తహసీల్దార్‌గా బండి మృత్యుంజయరావు నియమితులయ్యారు. అక్కడ తహసీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించిన కె.సూర్యారావు పశ్చిమగోదావరి జిల్లాకు బదిలీపై వెళ్లగా మామిడికుదురు మండలం నుంచి మృత్యుంజయరావు అక్కడికి బదిలీపై వచ్చారు. మంగళవారం ఆయన తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి బాధ్యతాయుతమైన విధులు నిర్వహించడానికి తగిన చర్యలు తీసుకుంటానన్నారు. నూతనంగా వచ్చిన తహసీల్దార్ మృత్యుంజయరావును కార్యాలయ సిబ్బంది, వీఆర్‌ఓలు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.

రైతు సంక్షేమ పథకాలు కొనసాగించాలి

- మండల సమావేశంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు
- పథకాలను ప్రజలకు చేరువ చేయాలన్న ఎమ్మెల్యే వేగుళ్ల
- సమస్యలు లేవనెత్తిన సభ్యులు



కపిలేశ్వరపురం మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

కపిలేశ్వరపురం: వైఎస్సార్ సీపీ హయాంలో చేపట్టి, రైతులకు మేలు చేసిన పథకాలను కొనసాగించాలని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. తొలుత అజెండాను ఎంపీడీఓ కె.రత్న కుమారి వివరించారు. ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, ఎమ్మెల్సీ తోట ఎక్స్ అఫీషియో సభ్యులుగా హాజరై, అధికారుల సమక్షంలో పలు సమస్యలపై చర్చించారు. జెడ్పీటీసీ సభ్యుడు పుట్టపూడి అబ్బు, వైస్ ఎంపీపీ సాకా శ్రీనివాస్ పలు అంశాలను సమావేశంలో లేవనెత్తారు.

రైతుల బీమా ప్రీమియం ప్రభుత్వం చెల్లిస్తుందా?

ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో రైతులకు బీమా ప్రీమియంను ప్రభుత్వమే చెల్లించిందని గుర్తు చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రీమియంను చెల్లిస్తుందా? అన్న ప్రశ్నకు ఏఓ కేవీఎస్ రమేష్ కుమార్ సమాధానమిస్తూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్ వరకూ ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. గోకులాల నిర్మాణాలకు సంబంధించిన రుణాలను రైతులకు సులభతరంగా మంజూరు చేసేలా వాణిజ్య బ్యాంకుల మేనేజర్లతో వ్యవసాయ, సంబంధిత అధికారులు చర్చించాలని ఎమ్మెల్సీ తోట ఆదేశించారు. జెడ్పీటీసీ సభ్యుడు పుట్టపూడి అబ్బు మాట్లాడుతూ నిడసనమెట్ట చెరువుగట్టుపై ఉన్న కొబ్బరి చెట్లు, పచ్చగడ్డి పాటలు నిర్వహించడంలో జాప్యం జరగంపై అధికారులను ప్రశ్నించారు. అధికారులు కాలయాపన చేస్తుండడం వల్ల పంచాయతీ ఆదాయానికి నష్టం వాటిల్లుతోందని అసహనం వ్యక్తం చేశారు. ఆరోగ్య సమస్యలపై చర్చ జరుగుతుండగా కపిలేశ్వరపురం సీహెచ్‌సీకి రోగులు అధిక సంఖ్యలో వస్తుండడంతో వైద్యులు, సిబ్బందిపై పనిభారం పెరుగుతోందని డాక్టర్ రాజ్‌కుమార్ చెప్పారు. దానిపై ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ మెరుగైన వైద్యసేవలందించే ఆసుపత్రికి రోగులు సంఖ్య సహజంగానే పెరుగుతుందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో కపిలేశ్వరపురం, తాతపూడి ర్యాంపులు వద్ద ఉంచిన వాస్తవక నిల్వ లెక్కలకు, కూటమి ప్రభుత్వ హయాంలో జరిపిన విక్రయాల లెక్కలకు మధ్య వ్యత్యాసాలున్నాయని, వాస్తవిక ఇసుక ఎలా మాయమైందో చెప్పాలని ఎంపీటీసీ సభ్యులు పలివెల మధు తదితరులు పట్టుబట్టారు. దీనిపై తహసీల్దార్ చిన్నారావు మాట్లాడుతూ వరదలకు కొంత ఇసుక కొట్టుకుపోయిందని సమాధానం చెప్పారు. నేలటూరు గ్రామానికి ఆరు నెలలుగా విద్యుత్ లైన్‌మేన్ లేక ప్రజలు అవస్థపడుతున్నారని సర్పంచ్ కుక్కల వీరన్న అన్నారు. అంగర పీహెచ్‌సీలో దాతర సహకారంతూ నూతన బ్లాక్ భవనం సమకూరిందని, ఇద్దరు వైద్యులు సేవలందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే వేగుళ్ల మాట్లాడుతూ సభ్యులు లేవనెత్తిన సమస్యలను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

గణితం, ఆంగ్లంపై మక్కువ పెంచాలి

సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదనరావు

రామచంద్రపురం రూరల్: విద్యార్థుల్లో గణితం, ఆంగ్లంపై మక్కువ పెంచేలా సులభమైన మెళకువలతో గణిత, ఇంగ్లీషు సామర్థ్యాలు పెరిగేలా పాఠశాలల్లో పాల్ ల్యాబ్‌లను విద్యార్థులు సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సమగ్రశిక్ష జిల్లా అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.మధుసూదనరావు సూచించారు. రామచంద్రపురం పట్టణంలోని ఇందిరా గాంధీ మున్సిపల్ హైస్కూల్, రూరల్‌లోని ద్రాక్షారామ జెడ్పీ హైస్కూల్, హసన్‌బాద జెడ్పీ హైస్కూళ్లను ఆయన మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లో అమలవుతోన్న పాల్ ల్యాబ్‌లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో 31 పాల్ ల్యాబ్స్ ఉన్నాయన్నారు. మొదటి దశలో 21 ల్యాబ్‌లు, రెండో దశలో 5 ఉన్నత పాఠశాలలు పీఎంశ్రీ పాఠశాలలుగా ఎంపిక య్యాయన్నారు. ప్రతి పీఎంశ్రీ పాఠశాలకు ఆట స్థలం అభివృద్ధి కోసం రూ.5 లక్షలు మంజూరయ్యాయన్నారు. అదే విధంగా జిల్లాలో 7 పాఠశాలల్లో కెమిస్ట్రీ ల్యాబ్‌ల నిర్మాణం నిమిత్తం రూ.1.09 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఆ నిధుల వినియోగంపై ప్రధానోపాధ్యాయులు మల్లాడి మాధవ్, పీఎస్‌బీఎస్‌కే సుందరి, వాడ్రేవు రత్నపద్మావతిలకు పలు సూచనలు చేశారు. పాల్ ల్యాబ్‌లను విద్యార్థులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చూడాల్సిందిగా గణిత, ఇంగ్లీషు ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో ఐఈ కోఆర్డినేటర్ ఎంవీవీ సత్యనారాయణ, ఎంఈఓలు మానుపూడి శ్రీనివాస్, వాసంశెట్టి నాగేశ్వరి, జిల్లా సైన్స్ అధికారి గిరజాల వెంకట సత్య సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

తోటపేట, హసన్‌బాదల్లో 'పొలం పిలుస్తోంది'


తోటపేటలో పశు వైద్య సేవలపై అవగాహన కల్పిస్తున్న కృష్ణార్జున

రామచంద్రపురం రూరల్: మండలంలోని తోటపేట, హసన్‌బాద గ్రామాల్లో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్.సత్యప్రసాద్, అనుబంధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏఓ సత్యప్రసాద్ ధాన్యం కొనుగోలు సంబంధిత అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. మండల పశు వైద్యాధికారి మేడిశెట్టి కృష్ణార్జున పశువుల్లో వచ్చే వ్యాధులు, నివావరణ, వైద్య చికిత్సలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్‌రావు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

కోతుల సంచారాన్ని నిరోధించాలి


శీల గ్రామ వీధుల్లో సంచరిస్తున్న కోతులు

కాజులూరు: మండలంలోని శీలలో ఇటీవల కోతులు గుంపులు, గుంపులుగా సంచరిస్తూ రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. గ్రామవీధుల్లో అవి హల్‌చల్ చేస్తుంటే స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. కొబ్బరిచెట్ల నుంచి కాయలు, పిందెలను తుంచి వేయడంతో పాటు పంటపొలాలపైనా కోతులు దాడిచేసి చిరుపొట్ట దశలో ఉన్న వరిమొక్కలను తుంచి పొట్ట తినేస్తున్నాయి. దీంతో తమకు తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని రైతులు వాపోతున్నారు. గ్రామవీధిల్లో సంచరిస్తూ ఇళ్లపై అవి పరుగులు తీస్తుండటంతో తాటాకిళ్లు, పెంకుటిళ్ల పైకప్పులు జారి పడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. చిన్నారులు, మహిళలు, ఇంటిలో నుంచి బయటకు రావాలంటే భయాందోళనకు గురవుతున్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులపైనా కోతులు దాడి చేస్తాయని వారి తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. తాళ్లరేవు అభయారణ్యం దగ్గర కావటంతో అక్కడి నుంచి కోతుల గుంపులు గ్రామానికి చేరుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి కోతుల సంచారాలను నిరోధించాలని రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు.

పాఠశాలల్లో ఘనంగా కలాం జయంతి


పసలపూడిలో అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

రాయవరం: మండలంలోని పలు పాఠశాలల్లో భారత మాజీ రాష్ట్రపతి, అబ్దుల్ కలాం జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మిస్సైల్ మేన్ ఆఫ్ ఇండియాగా ప్రసిద్ధి కెక్కిన అబ్దుల్ కలాంను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు పేర్కొన్నారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులు అర్పించారు. మండలంలోని పసలపూడిలో పాఠశాల హెచ్ఎం నూలు ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించిన ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలను పలువురు ప్రశంసించారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం


కాలువ గట్టున ఆగిన బస్సు

కె.గంగవరం: మండల పరిధిలోని యర్రపోతవరం వంతెన వద్ద ప్రైవేటు ట్రావెల్స్ బస్సు కాలువలోకి దూసుకెళ్లింది. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం తెల్లవారుజామున ద్వారకా తిరుమల నుంచి యానాం వైపు వెళుతున్న మేఘనా ట్రావెల్స్ బస్సు యర్రపోతవరం వంతెన వద్దకు వచ్చే సరికి రోడ్డు పక్కనే ఉన్న కాలువలోకి దూసుకెళ్లింది. డ్రైవర్ అప్రమత్తమై సరైన సమయంలో బ్రేకులు వేయడంతో కాలువ గట్టున ఆగింది. దీంతో ప్రయాణికులందరూ సురక్షితంగా బయటపడ్డారు.

లొల్లలో హెల్త్ సబ్ సెంటర్ నిర్మించాలి


వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న లొల్ల సర్పంచ్ జానకిరాంబాబు

రాయవరం: మండలంలోని లొల్ల గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి నిధులు మంజూరు కోరుతూ గ్రామ సర్పంచ్ చాట్రాతి జానకి రాంబాబు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. గ్రామానికి చెందిన దాత ముళ్లపూడి రామకృష్ణ సబ్ సెంటర్ నిర్మాణం నిమిత్తం తొమ్మిది సెంట్ల స్థలాన్ని పంచాయతీకి రాసి ఇచ్చారు. గ్రామంలో సబ్ సెంటర్ ఆవశ్యకత తెలుపుతూ పంచాయతీ తీర్మానం, దాత ఇచ్చిన స్థలం కాపీ, ఇతర అవసరమైన డాక్యుమెంట్లతో కూడిన వినతిపత్రాన్ని ఆయన మంత్రికి అందజేశారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన వారధి కార్యక్రమంలో ఈ వినతిపత్రాన్ని అందజేసినట్లు సర్పంచ్ జానకిరాంబాబు తెలిపారు. సబ్‌సెంటర్ ఏర్పాటుకు అనుకూలంగా ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు కూడా స్పందించి, సహకరించినట్లు ఆయన తెలిపారు.

చేతుల పరిశుభ్రతపై అవగాహన


అంగర పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వెంకటేశ్వరరావు

కపిలేశ్వరపురం: ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని అంగర, వాకతిప్ప, అచ్యుతాపురం పీహెచ్‌సీలు, కపిలేశ్వరపురం సీహెచ్‌సీల పరిధిలోని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అంగర, పడమర ఖండ్రిక గ్రామాల్లో నోడల్ అధికారి వెన్నేటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలోని పలువురు ఆరోగ్య కార్యకర్తలు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆహారాన్ని చేతుల ద్వారా తీసుకొంటున్న నేపథ్యంలో క్రమం తప్పకుండా చేతులను శుభ్రపరుచుకోవాలన్నారు.

వీధివారిలంకలో వ్యక్తి అదృశ్యం

కపిలేశ్వరపురం: కేదారిలంక గ్రామ శివారు వీధివారిలంక గ్రామానికి చెందిన 45 ఏళ్ల వీధి సూర్యచంద్రప్రకాశరావు అదృశ్యంపై కేసు నమోదు చేసినట్టు అంగర ఎస్సై డి.రవికుమార్ మంగళవారం తెలిపారు. ఈనెల 8వ తేదీ ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లిన అతను తిరిగి రాలేదు. దీనిపై అతని భార్య మాణిక్యాంబ 14న అంగర పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించగా కేసు నమోదు చేసినట్టు ఎస్సై రవికుమార్ తెలిపారు.

నేడు అభివృద్ధి పనులకు భూమిపూజ

రాయవరం: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం అభివృద్ధి పనులకు భూమిపూజ చేయనున్నట్టు ఎంపీడీవో ఎస్.కీర్తి స్పందన మంగళవారం విలేకరులకు తెలిపారు. మండలంలోని వెదురుపాక, రాయవరం, వెంటూరు గ్రామాల్లో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరు కాబడిన నిధులతో చేపట్టే పనులకు మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు భూమిపూజ చేయనున్నట్లు ఆమె తెలిపారు.

అధికారుల ఫోన్ నంబర్లు

రాయవరం మండలం

తహసీల్దారు	9849903905
ఎంపీడీవో	9912191666
మండల విద్యాశాఖాధికారి1	9948523380
మండల విద్యాశాఖాధికారి2	7013074928
పోలీసు స్టేషన్	08857235333
సబ్‌ఇన్‌స్పెక్టరు	9440904843
రాయవరం పీహెచ్‌సీ వైద్యాధికారులు	8309351543, 7013003149
మాచవరం పీహెచ్‌సీ వైద్యాధికారులు	8501002004, 8639015670
మండల వ్యవసాయాధికారి	8886613579
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవో	7702072648
డ్వాక్రా ఏపీఎం	9154081283
మండల ఇంజనీరింగ్ అధికారి	9502377535
విద్యుత్‌శాఖ ఏఈ	9440812651
హౌసింగ్ ఏఈ	7093930489
మండల పశువైద్యాధికారి	8074154935
ఉద్యానవన శాఖ అధికారి	8712625211
గ్రామీణ నీటి పారుదల శాఖ ఏఈ	9100121182

సినిమాలు



రామచంద్రపురం

రాజగోపాల్	శ్వాగ్
కిషోర్	దక్షిణ
శ్రీసూర్య	దేవర

ద్రాక్షారామ

శ్రీలక్ష్మి	సత్యం సుందరం
శ్రీసూర్య	దేవర